జూనియర్ లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మండలి చైర్మన్ గుత్తా

రామగిరి, జనవరి 10 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్ సంఘం క్యాలెండర్, డైరీని శుక్రవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ధన్‌రాజ్, సుధారాణి, రాజశేఖర్, హేమలానాయక్, నాగిరెడ్డి, ధనమ్మ పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్/నార్కట్‌పల్లి/చిట్యాల, జనవరి 10 : కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డలకు వరమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 112 మంది లబ్ధిదారులకు, నార్కట్‌పల్లి మండలానికి చెందిన 50 మందికి, చిట్యాల మండలంలోని 44 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం ఆయా మండల కేంద్రాల్లో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెండ్లి ఆ కుటుంబానికి భారం కాకూడదనే ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్లు గుగులోతు ప్రసాద్, తాసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, డీసీసీబీ వైస్ చైర్మన్ దయాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, చిట్యాలలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, సీఐ నాగరాజు, డీటీ విజయ, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ ప్రోడక్ట్స్ షోరూం ప్రారంభం

ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందిస్తున్న నిర్వాహకులు

చందంపేట(దేవరకొండ), జనవరి 10 : దేవరకొండ పట్టణంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో లోకసాని పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ప్రోడక్ట్స్ షాపును శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్ చైర్మన్ కోదండరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంకుడుకాయలు, ఇతర ప్రకృతి ఉత్పత్తులతో షాంపులు, డిష్ వాషర్లు, ఫ్లోర్ క్లీనర్, హ్యాండ్ వాష్, వ్యవసాయ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్, ఫంగిసైడ్ తయారు చేసిన పద్మారెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర రిటైర్డ్ ఇంజినీర్స్ సంఘం అధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్.రెడ్డి, నాయకులు కర్నాటి లింగారెడ్డి, బ్రహ్మశ్రీ, సూర్యనారాయణస్వామి, శ్రావణ్, కర్నాటి జనార్దన్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో యాదవులకు ప్రాధాన్యం కల్పించాలి

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలు యాదవ్

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యావవసంఘం నాయకులు

నల్లగొండ రూరల్,జనవరి 10: రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న యాదవులకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవన్ జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద జాతర అయిన గొల్లగట్టు (పెద్దగట్టు)ను రాష్ట్ర పండుగగా గుర్తించాలని, జాతర నిర్వహణ కోసం రూ. 100 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల కాపరులకు అందించిన పథకాలను కొనసాగించాలన్నారు. అనంతరం పాల్గొని సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి గోరవర్ధన్ యాదవ్, సుధాకర్, పద్మ, అల్లి సభాష్, వేణు, పంకజ్, కాశీ రాములు, పర్వతాలు, వంశీ, పిల్లి రామరాజు, మద్ది శ్రీనివాస్, సుంకరబోయిన శివకుమార్, నాగరాజు పాల్గొన్నారు.

నల్లగొండలో 'సముద్రా ఇన్' ప్రారంభం

సముద్రా ఇన్ హోటల్‌ను ప్రారంభిస్తున్న వెంకయ్య

రామగిరి, జనవరి 10: నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియా రం సెంటర్‌లో ఏర్పా టు చేసిన 'సముద్ర ఇన్' హోటల్, లాడ్జిని శుక్రవారం ప్రముఖ వ్యాపారవేత్త, బిల్డర్ సముద్రాల వెంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వచ్చే వారికి, వీఐపీ, అధికారులకు బసచేయడానికి అవసరమైన విధంగా, ఆధునిక టెక్నాలజీతో లాడ్జిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, గోపగాని మెహర్‌బాబా, కొనకంచి విజయ్‌కుమార్, డాక్టర్ పీవీఎన్ మూర్తి, డాక్టర్ హిమవంతరెడ్డి, ప్రముఖులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). MAHINDRA ALFA DX PASENGER BS-IV, TS29T 8855 MODEL : 2018, 2). APE CITY NXT+ CNG BS-VI, TS29TB 8246 MODEL : 2023, 3). APE XTRA LDX CLS BS-VI TS29TB 9384 MODEL: 2023.
Cell:7337351819
D.No. 797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad - 508206

CHANGE OF NAME
★ I, **PODISETI YELLAIAH, S/o.** DEVULU, R/o. KATTANGUR (Vi & Mdl), Nalgonda District, Telangana State - 508205.IHave changed my name as **PODISETI YELLESH,** S/o. PODISETI DEVULU.

డాక్యుమెంట్స్ పోయినవి
★ బండారు పార్వతమ్మ, W/o. వెంకన్న, R/o. ఇ.నెం. 8-31, గాంధీబజార్, దేవరకొండ గ్రామం & మండలం, నల్లగొండ జిల్లా. నాకు సంబంధించిన ప్లాటు ఒరిజినల్ రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 1425/1997 గలది నేను పాత ఇంటి నుండి కొత్త ఇంటికి మారుతున్న సందర్భంగా పోయినది. దొరికినవారు సంప్ర : 9848884797

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారుడు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	చౌటుప్పల్ : 9182777638

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ఎదుట ఆశ కార్యకర్తల ధర్నా
- అనంతరం వినతిపత్రాల అందజేత

నల్లగొండ ఎమ్మెల్యే ఆఫీస్‌లో వినతిపత్రం అందిస్తున్న ఆశ కార్యకర్తలు

మునుగోడు/నార్కట్‌పల్లి/హాలియా, జనవరి10 : ఆశ కార్యకర్తల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, వేతనం రూ.18వేలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించారు. మునుగోడు మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ 2023–24లో చేసిన లెప్రసీ సర్వే డబ్బులు నేటికీ ఇవ్వకుండా మళ్లీ సర్వే చేయాలని ప్రభుత్వం కార్యకర్తలపై ఒత్తడి చేయడం సరికాదన్నారు. వాటిని వెంటనే అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ మండలాల కన్వీనర్లు వరికుప్పుల ముత్యాలు, ధనంజయ, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్య, కార్యదర్శులు పి.నాగమణి, వి.అలివేలు, జి.వరలక్ష్మి, జ్యోతి, సైదమ్మ, రమావత్ కవిత, కోరే లలిత, ఎదుళ్ల సునీత, శోభ, భాగమ్మ, ఆరుణ, ఏర్పుల పద్మ, మంజులా రాణి, పల్లె కౌసల్య, అయిల్ కలమ్మ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో చింతపల్లి బయ్యన్న, కొండ వాణి, సంధ్య, రాజేశ్వరి, విజయలక్ష్మి, నాగలక్ష్మి, పద్మ, జానకమ్మ, జయమ్మ, భాగ్యమ్మ, నీరజ, లత, సైదమ్మ పాల్గొన్నారు.

హాలియాలోని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం ఎదుట కార్యకర్తలు ధర్నా చేశారు. కార్యాలయంలో ఎవ్వరూ లేకపోవడంతో ఖాళీగా ఉన్న కార్యాలయానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, నాయకులు రేబెల్లి వెంకటేశ్వర్లు, వెంకటమ్మ, అనూశ, శశికళ, పార్వతి, సత్యమ్మ, సలోని, పద్మ, మంగమ్మ పాల్గొన్నారు.

ఆటోమొబైల్స్‌లో కాపీరైట్స్ అధికారుల తనిఖీ

నీలగిరి, జనవరి10 : నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్‌లోని పలు ఆటోమొబైల్స్ దుకాణాలపై శుక్రవారం కాపీరైట్స్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా తనిఖీ చేపట్టారు. పలు ఆటోమొబైల్స్ దుకాణాల్లో నకిలీ అయిల్‌ను అమ్ముతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టి అనుమానాస్పదంగా ఉన్న పలు అయిల్ కంపెనీల బాటిల్స్‌ను సీజ్ చేశారు. వివిధ రకాల కంపెనీల అయిల్స్‌ను, వారు కొనుగోలు చేసిన బిల్లులను స్వాధీనం చేసుకొని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నేడు సాగర్‌కు డిప్యూటీ సీఎం భట్టి

నందికొండ, జనవరి 10 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని ప్రాజెక్ట్ హౌస్‌లో నిర్వహిస్తున్న గిరిజన ఆదివాసీ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాలలో ఉన్న హెలిప్యాడ్, ప్రాజెక్ట్ హౌస్ వద్ద భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గట్టుప్పల్, జనవరి 10 : ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఎస్ఐ గుత్తా వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తెరట్‌పల్లి గ్రామానికి చెందిన గిరి యాదయ్య వివిధ కారణాలతో అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక పోవడంతో బుధవారం తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. యాదయ్యకు భార్య ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

ఆర్థిక సాయం

మర్రిగూడ(నాంపల్లి),జనవరి 10 : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఊరిపక్క మల్లమ్మ, బుషిపాక కృష్ణయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ బెక్కం రమేశ్, నాయకులు గడ్డి పుల్లయ్య, మారగోని యాదయ్య, కడారి శ్రీను, ముత్తయ్య, రామస్వామి ఉన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో చిట్యాల విద్యార్థి ప్రతిభ

అకిల్‌నందన్

చిట్యాల, జనవరి 10 : ఇటీవల నల్లగొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో చిట్యాలలోని గ్రీన్ గ్రూవ్ పాఠశాలకు చెందిన కట్ట అఖిల్ నందన్ బాలుర అండర్ –19 విభాగంలో జిల్లా జట్టు తరపున ఆడి ఉత్తమ ప్రతిభ కనబర్చి తమ జట్టును ప్రథమ స్థానంలో నిలిపినట్లు పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బాలికల విభాగంలో పాఠశాలకు చెందిన పిట్టల అశ్విత, షేక్ అయేషా, పందిరి సహస్ర కూడా ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో అభినందించారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

మర్రిగూడ(నాంపల్లి), జనవరి 10 : మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాలకు నిర్వాణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వనం మహేశ్, ప్రధాన కార్యదర్శి వంగర భరద్వాజ్, చీదేటి విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.50వేల విలువైన మైక్ సెట్, బోధనా సామగ్రి అందించారు. హెచ్‌ఎం చందా రాజశేఖరం పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేటీఆర్‌పై కేసు

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మల్లేశ్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న కట్టా మల్లేష్‌గౌడ్

మిర్యాలగూడ, జనవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం చేతగాక, వాటి గురించి అడుగుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపులో భాగంగానే అక్రమ కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేశ్‌గౌడ్ విమర్శించారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఫార్ములా–ఈ కారు రేసుతో కేటీఆర్ హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచితే, కాంగ్రెస్ ప్రభుత్వం రివెంజ్ రాజకీయాలతో దానిని డ్యామేజ్ చేస్తున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను విడనాడి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. గౌరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీటీసీ మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, నాయకులు పెదపంగ సైదులు, నక్క నాగరాజు, నక్క శ్రీధర్, కుమార్, రాంబాబు,

చినలింగారెడ్డి, బంటు రాము, కట్టా వెంకటయ్య, శ్రీను, జానకిరాంరెడ్డి, వేణు, చంటి, సైదులు పాల్గొన్నారు.

క్షేత్రపర్యటనలో ఉమెన్స్ మైక్రోబయాలజీ విద్యార్థులు

రామగిరి, జనవరి 10: నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల డిపార్టుమెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ విద్యార్థులు, అధ్యాపకులు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. పానగల్‌లోని మిషనల్ భగీరథ ఫిల్టర్ హౌస్‌తోపాటు వాటర్ పంపింగ్ అంశాలను పరిశీలించారు. విద్యార్థులతోపాటు అధ్యాపకురాలు కె.సరితను ప్రిన్సిపాల్, హెచ్‌వోడీ అభినందించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగం అధ్యాపకుడు రవి, కార్యాలయ అధికారులు ధర్మేంద్ర, విద్యా ర్థులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదానం

నీలగిరి, జనవరి10 : జిల్లా కేంద్రానికి చెందిన తెలుకుంట్ల శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా శుక్రవారం రెడ్‌క్రాస్ సొసైటీ భవన్‌లో స్వచ్ఛంద రక్తదానంతోపాటు అవయవదాన పత్రంపై ఆయన సంతకాలు చేశారు. శ్రీకాంత్, లహరి దంపతులను జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సామాజిక కార్యకర్త చంద్రశేకర్, వలంటీర్ విప్లవ్‌కుమార్, జీవిరాములు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

పాల్గొన్న విద్యార్థులు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రామగిరి, జనవరి 10 : నల్లగొండలోని జెబీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ముగింపు కార్యాక్రమంలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మకుమారి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేపాక నర్సింహారెడ్డి, కె.సంపత్, బి.రూప, డి.రేణుక, రత్నమాల, అలీమ్ పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

చిట్యాల, జనవరి 10 : సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, మండలాధ్యక్షుడు ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షురాలు జానకి, రంగా రామలింగయ్య, ప్రధాన కార్యదర్శి గడగోజు సతీశ్, కోశాధికారి తోట చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో గట్టుప్పల్ వాసి ప్రతిభ

మహ్మద్ ఖాదర్

గట్టుప్పల్, జనవరి 10 : మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన మహ్మద్ ఖాదర్ కుమారుడు మహ్మద్ ఒసమా ఖాదర్ గురువారం నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో అండర్–14 విభాగంలో ప్రతిభ కనబర్చారు. గతేడాది ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయ స్థాయి ఫుట్‌బాల్ వ్యాచ్‌లో గోల్డ్ మెడల్ సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం అతను ఎస్‌డీపీఎఫ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ప్రమోషన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోచ్ అద్నాన్ ఆమోది వద్ద శిక్షణ పొందుతున్నాడు. తమ కుమారుడికి ప్రభుత్వం చేయూతనందించి ప్రోత్సహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పశువైద్య శిబిరం

త్రిపురారం, జనవరి 10: మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో పశువైద్యశాఖ, నిడమనూరు మార్కెట్‌కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ భారతీభాస్కర్ నాయక్, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పశువైద్యాధికారి నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

యాపలపాయతండాకు ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

చందంపేట(దేవరకొండ), జనవరి 10 : దేవరకొండ డిపో నుంచి మండలంలోని యాపలపాయతండాకు కొత్తగా ఏర్పా టు చేసిన బస్సు సర్వీసును శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, డిప్యూటీ ఆర్‌ఎం శివ శంకర్, డిపో అసిస్టెంట్ మేనేజర్ సైదులు, అసిస్టెంట్ మెకానిక్ కృష్ణయ్య, నాయకులు సిరాజ్‌ఖాన్, ముక్కమల వెంకటయ్యగౌడ్, పున్న వెంకటేశ్వర్లు, మారుపాకుల అరుణాసురేశ్‌గౌడ్, గోవిందుయాదవ్, శిరందాసు కృష్ణయ్య, సాయి రాథోడ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట డీవైఎఫ్ఐ ధర్నా

నల్లగొండ రూరల్,జనవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదురుగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్ల మహేశ్ మాట్లాడుతూ ఏటా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ, జనవరి 10: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థులకు టై, బ్యాడ్జీ, బెల్టులను ఆయన పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మినీ గ్రీన్ గార్డెన్‌ను ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులే దాతలుగా ఉండి విద్యార్థుల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, ఎంఈఓ బాలూనాయక్, కౌన్సిలర్లు రవినాయక్, నర్సిరెడ్డి, పీఏసీసీ చైర్మన్ భవాని, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలి

- డీపీఓ వెంకటయ్య

మాట్లాడుతున్న డీపీఓ వెంకటయ్య

నార్కట్‌పల్లి, జనవరి 10 : పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరు గు పర్చేందుకు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కట్టంగూరు, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి ఏర్పడకుండా ముం దస్తు చర్యలు చేపట్టాలని, మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. డీఎల్పీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి : డీటీసీ

అవగాహన కల్పిస్తున్న డీటీసీ వాణి, ఎంవీఐలు

మాడ్గులపల్లి, జనవరి 10: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీటీసీ వాణి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రత, నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంవీఐ లావణ్య, స్వప్న, మల్లిఖారుజన, చంద్రశేఖర్, సోనీప్రియ, పోలీసులు పాల్గొన్నారు.

పీయూ ఫార్మసీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

సోమేశ్వర్‌ను అభినందిస్తున్న పీయూ వీసీ శ్రీనివాస్

రామగిరి, జనవరి 10: మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న కోమటి సోమేశ్వర్ డాక్టరేట్ పట్టా పొందారు. బీజూ పట్నాయక్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఎంఈ బానోజీరావు పర్యవేక్షణలో 'ఫార్ములేషన్ డెవలప్మెంట్, ఆప్టిమైజేషన్ అండ్ క్యారెక్టరిజేషన్ ఆఫ్ గ్యాస్ట్రో – రిటెంటిప్ డ్రగ్ డెలివరీ సిస్టం ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్' అంశంపై పరిశోధన చేసి గ్రంథం సమర్పించడంతో ఆయనకు డాక్టరేట్ అందించారు. నల్లగొండలోని వెల్‌కం టైలర్ ప్రొపైటర్ యాదగిరి కుమారుడు సోమేశ్వర్. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ వీసీ చాంబర్‌లో సోమేశ్వర్‌ను వీసీ ప్రొఫెసర్ జీఎన్. శ్రీనివాస్, పలువురు అధికారులు ఆయనను ఘనంగా సత్కరించారు.

దర్వేశిపురం ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ఆలయ చైర్మన్‌ను సన్మానిస్తున్న అధికారులు

నల్లగొండ సిటీ, జనవరి 10 : దర్వేశిపురం ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డితోపాటు పాలకవర్గ సభ్యులు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధికారులు, స్థానికులు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్, ఈఓ జయరామయ్య, పరిశీలకుడు సుమతి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసగౌడ్, మధు, గోపాల్‌రెడ్డి, గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ చైర్మన్లు కరుణాకర్‌రెడ్డి, యాదగిరి, గణేశ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నగర్ పంచాయతీ అభివృద్ధిపై ఆరా

మహిళా సంఘం సభ్యులతో సమావేశమైన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి జయరాం, అధికారులు

మిర్యాలగూడ రూరల్, జనవరి 10 : మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ పంచాయతీని శుక్రవారం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి జయరాం, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయ అధికారి సెల్వ రాజ్ సందర్శించారు. గ్రామంలో అభివృద్ధిపై ఆరాతీశారు. గత సర్పంచ్ భోగవల్లి వెంకటరమణా చౌదరి హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం అవార్డును ప్రకటించింది. దాంతో ప్రభుత్వ ప్రతినిధులు శుక్రవారం గ్రామంలో పార్యటించిన అనంతరం మాజీ సర్పంచ్ వెంకటరమణాచౌదరి, గ్రామ స్థాయి ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్, ఆశకార్యక్తలు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి కార్యాలయ ఉద్యోగి నజీర్, జిల్లా ఎస్‌బీఎం ప్రతినిధి మోమిద్, పం చాయతీ కార్యదర్శి భద్రయ్య పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

నృత్యం చేస్తున్న చిన్నారులు

రామగిరి, జనవరి 10: జిల్లా కేంద్రంలోని నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన పాఠశాల 40వ వార్షికోత్సవం అలరించింది. టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యుడు టి.వివేక్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు జగిని భీమయ్య, కార్యదర్శి డి.అమరేందర్ రావు, కోశాధికారి పి.వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ పార్థసారధి పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

గుర్రంపోడ్, జనవరి 10: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాగిణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు,7,8,9,10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, పీహెచ్‌సీ విద్యార్థులు రూ.125, జనరల్ వారు రూ.200 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

హాలియా, జనవరి 10 : హాలియా టైం స్కూల్ విద్యార్థులు శుక్రవారం రోడ్డు ప్రమాదాలపై సీఐ జనార్దన్‌గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐ జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బైక్ నడిపే వారు హెల్మెంట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మంద నరేందర్‌రెడ్డి, కత్తి కోటిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.